క్లుప్తంగా...

15 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

మేడ్చల్‌రూరల్: ఈ నెల 15వ తేదీ నుంచి మూడు రోజుల పాటు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల అధికారులు తెలిపారు. సీఎం కప్ పేరిట నిర్వహించే టోర్నీలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, ఫుట్‌బాల్ క్రీడల్లో పాల్గొనేందుకు 15 నుంచి 36 ఏళ్లలోపు వయస్సు గల యువకులు పాల్గొనేందుకు వివరాలు ఇవ్వాలని కోరారు.

ఎమ్మార్‌సీఈ కళాశాలలో దంత వైద్య శిబిరం

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్‌సీఈ కళాశాలలో గురువారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్ సుధీర్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించగా అనంతరం మల్లారెడ్డి డెంటల్ ఆస్పత్రి వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆర్గనైజర్ రత్నకుమార్, వైస్ ప్రిన్సిపాల్ టీవీ రెడ్డి, ఏఓ రాజేశ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాపై ఫిర్యాదు

ఘట్‌కేసర్: కొర్రెముల్ పంచాయతీ రెవెన్యూ పరిధిలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయంలో ఎఫ్‌ఎస్‌సీఎస్ డైరెక్టర్ ధర్మారెడ్డి ఫిర్యాదు చేశారు. సర్కారు భూమి అన్యాక్రాంతం కాకుండా కబ్జా యత్నాన్ని నిలుపుదల చేసి కబ్జాకు యత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

వివాహానికి ఆర్థిక సాయం

ఘట్‌కేసర్: పేద యువతి వివాహానికి వెంకటాపూర్ ఉప సర్పంచ్ కట్ట సత్యనారాయణ గౌడ్ గురువారం ఆర్థిక సాయం అందజేశాడు. గ్రామానికి చెందిన సులోచన నర్సింగ్‌రావు మనువరాలు హర్షిత, ప్రణయ్‌ముదిరాజ్ వివాహానికి రూ.30,116లు అందజేశాడు. కార్యక్రమంలో కొర్రెముల్ ఉప సర్పంచ్ రాజు ముదిరాజ్, నందు, సాయికిరణ్, నవీన్, కృష్ణ, సత్తయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అవుషాపూర్‌లో దహనవాటిక పనులు షురూ



దహనవాటిక పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ కావేరి

ఘట్‌కేసర్: అవుషాపూర్ ఎస్సీ శ్మశానవాటికలో రూ.5 లక్షలతో నిర్మిస్తున్న షెడ్డు, దహనవాటిక పనులు ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ కావేరితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలయ్యయాదవ్, వార్డు సభ్యుడు కుశలవరెడ్డి, నాయకులు మశ్చేందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, సాయిలు, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కరెంట్‌షాక్‌తో పాడి గేదె మృతి



మృతిచెందిన పాడిగేదె

కీసర: కరెంట్ షాక్‌తో సుమారు రూ.లక్ష విలువ చేసే పాడి గేదె మృతిచెందిన ఘటన రాంపల్లిదాయర గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు.. రాంపల్లిదాయరకు చెందిన రైతు గంగి బాలయ్య ఉదయం తమ పశువులను మేతకు ఇందిరమ్మకాలనీ సమీపంలో వదిలిపెట్టాడు. బుధవారం రాత్రి ఈదురుగాలులకు సమీపంలోని విద్యుత్ వైరు తెగిపడింది. మేత కోసం వెళ్లిన పాడిగేదె కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. రైతు గంగి బాలయ్య ద్వారా సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గరుగుల అండాలు మల్లేష్‌లు ఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ అధికారులు, పోలీసులు, పశువైద్యాధికారికి సమాచారం అందజేశారు. గ్రామస్తుల సమక్షంలో పంచనామ నిర్వహించారు. నిరుపేద అయిన గంగి బాలయ్యను ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ కోరారు. ఉపసర్పంచ్‌రాము, పశువైద్యాధికారి విమల తదితరులు ఉన్నారు.

ఆధునిక సౌకర్యం.. మెరుగైన వైద్యం

గాంధీకే సాధ్యం

రూపురేఖలు మారనున్న గాంధీ ఆస్పత్రి



చివరి దశలో మాతాశిశు సంరక్షణ భవనం

- ప్రారంభానికి సిద్ధంగా మూడు భవన సముదాయాలు
- అందుబాటులోకి మరింత మెరుగైన వైద్యసేవలు

గాంధీఆస్పత్రి: తెలంగాణ వైద్య ప్రదాయినీ సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి రూపురేఖలు మారనున్నాయి. అత్యాధునిక సదుపాయాలు, కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన మూడు నూతన భవన సముదాయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. గాంధీ అత్యవసర విభాగం వెనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో (మ్యాచింగ్ గ్రాంట్) నిర్మిస్తున్న మాతాశిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్)తో గర్భిణులు, బాలింతలు రెండింతలు, రోగి సహాయకుల సంఖ్య నాలుగింతలు పెరిగే అవకాశం ఉందని భావించిన ఆస్పత్రి అధికారులు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఎంసీహెచ్ భవనం పక్కనే అత్యాధునిక డైట్ క్యాంటిన్ భవన నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. డైట్ క్యాంటిన్‌లో తయారు చేసిన ఆహార పదార్థాలను ఇన్ పేషెంట్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులకు అందించేందుకు ప్రత్యేక ఆకాశ వంతెనలు (స్కై బ్రిడ్జ్) నిర్మించనున్నారు. ఓపీ విభాగం ముందు ప్రైవేటు మెడికల్ షాపుల భవనంపైన నిర్మించిన మరో అంతస్తులో నైట్ షెల్టర్ అందుబాటులోకి రానుంది.

రూ.50 కోట్లతో ఎనిమిది అంతస్తుల్లో..

రూ. 50 కోట్ల వ్యయంతో జీ+8 అంతస్తుల్లో చేపట్టిన మాతాశిశు సంరక్షణ భవన నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. అధునాతన వైద్య యంత్రాలు, పలు రకాల వసతులు, సౌకర్యాలతో కూడిన ఐసీయూ, ఆధునిక ఆపరేషన్ థియేటర్లతో పాటు మరో రెండు వందల పడకలు అందుబాటులోకి వస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగే హైరిస్క్ ప్రసవాలను ఇక్కడే నిర్వహించి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడతారు. ప్రధాన భవనంలో కొనసాగుతున్న గైనకాలజీ, పీడియాట్రిక్ విభాగాలను ఇక్కడకు తరలించి, తల్లీ బిడ్డలకు ఒకేచోట మరింత మెరుగైన వైద్యసేవలు అందిస్తారు. గైనకాలజీ, పీడియాట్రిక్, అనస్తీషియాతో పాటు పలు రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యులు నిరంతరం అందుబాటులో ఉంటారు. ప్రస్తుతం గాంధీలో నెలకు సుమారు 800 ప్రసవాలు జరుగుతుండగా, ఎంసీహెచ్ భవనం అందుబాటులోకి వస్తే ప్రసవాల సంఖ్య రెట్టింపు అవుతుంది.

సాక్షి వరుస కథనాలతో స్పందన

రెండు దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న డైట్ క్యాంటిన్ సమస్య మంత్రి హరీష్‌రావు చొరవతో పరిష్కారమైంది. రూ.2.25 కోట్ల నిధులు కేటాయించడంతో అత్యాధునిక హంగులతో చేపట్టిన నూతన డైట్ క్యాంటిన్ భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఆస్పత్రి డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరడంతో మురుగునీరు సెల్లార్‌తోపాటు డైట్ క్యాంటిన్‌ను ముంచెత్తింది. తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతున్న మురుగు మధ్యలోనే ఆహార పదార్థాలు తయారు చేయడాన్ని స్వయంగా చూసిన పలువురు వైద్యులు డైట్ క్యాంటిన్ భోజనాన్ని తిరస్కరించారు. గతంలో పర్యటించిన జిల్లా కలెక్టర్, గాంధీ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ (హెచ్‌డీఎస్) చైర్మన్ శర్మన్ మురుగుతో నిండిన డైట్ క్యాంటిన్‌ను చూసి ఖంగుతున్నారు. మురుగుతో నిండిన డైట్ క్యాంటిన్‌పై సాక్షి దినపత్రిక పలుమార్లు ప్రధాన శీర్షికతో కథనాలు ప్రచురించగా స్పందించిన మంత్రి హరీష్‌రావు నిధులు కేటాయించారు.



కొనసాగుతున్న డైట్ క్యాంటిన్ భవన నిర్మాణం

సీడీఎంఏ ఆధ్వర్యంలో నైట్ షెల్టర్..

కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) ఆధ్వర్యంలో రూ.91 లక్షల వ్యయంతో గాంధీఆస్పత్రి ప్రాంగణంలో చేపట్టిన నైట్‌షెల్టర్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. రోగితోపాటు సహాయకులుగా ఒకరికి మాత్రమే వార్డులోకి అనుమతి ఉంది. రోగిని డిశ్చార్జి చేసేంత వరకు మిగిలిన కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి ప్రాంగణంలోని వెయిటింగ్ షెడ్లు, చెట్లు కింద రోజుల తరబడి ఉంటున్నారు. గాంధీ ఇన్‌పేషెంట్ విభాగంలో నిత్యం సుమారు 2 వేల మంది చికిత్సలు పొందుతుంటారు. రోగి సహాయకులు కాలకృత్యాలు, రాత్రి వేళ నిద్రించేందుకు నిర్మించిన షెల్టర్‌హోంలో మొత్తం వంద పడకలు ఏర్పాటు చేసి స్త్రీ, పురుషులకు వేర్వేరుగా కేటాయించారు.

త్వరలోనే అందుబాటులోకి



గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో మాతాశిశు సంరక్షణ కేంద్రం, డైట్ క్యాంటిన్, నైట్‌షెల్టర్ భవన సముదాయాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. వైద్యమంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాం. నిరుపేద రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించి సీఎం కేసీఆర్ ఆశలు, ఆశయాలకు అనుగుణంగా ఆరోగ్య తెలంగాణ ఆవిష్కరణకు మా వంతు కృషి చేస్తాం.

-ప్రొఫెసర్ రాజారావు, గాంధీ సూపరింటెండెంట్

పశువులను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ఘట్‌కేసర్: నిబంధనలు పాటించకుండా అక్రమంగా కబేళాకు తరలిస్తున్న పశువులను ఘట్‌కేసర్ పోలీసులు పట్టుకున్నారు. కంట్రోల్ రూం నుంచి లభించిన సమాచారం మేరకు గురువారం తెలవారుజామున ఘట్‌కేసర్ సర్వీస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యాన్‌ను తనిఖీ చేయగా ఖమ్మం జిల్లా చర్ల నుంచి నిబంధనలు పాటించకుండా ఆహారం, నీరు, లేకుండా చెంగిచెర్లలోని కబేళాలకు తరలిస్తున్న 21 పశువులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో హైదరాబాద్ కిషన్‌బాగ్‌కు చెందిన డ్రైవర్ తాహెర్(28) గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాజ్యాంగాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి



శామీర్‌పేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీఎస్పీ నాయకులు

శామీర్‌పేట్: ప్రతి పౌరుడికి రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) శామీర్‌పేట మండల కన్వీనర్ వివేక్ మహారాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో అట్టడుగు ప్రజలైన బీసీ, ఎస్టీ, ఎస్సీ ప్రజలు రాజ్యాంగంతోనే లబ్ధి పొందుతున్నారని అన్నారు. కానీ ప్రస్తుత పాలకులు భారత రాజ్యాంగం విలువలను పాటించకుండానే పరిపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు మహేందర్, అరవింద్, జగదీష్, నరేష్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా నాగమణి

అల్వాల్: అల్వాల్ సర్కిల్ ఉపకమిషనర్ ఏ.నాగమణి స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ పదోన్నతి లభించడం సంతోషంగా ఉందన్నారు. దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

అల్వాల్: హామీల అమలులో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. గురువారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను ఆయన ప్రారంభించారు. కుమ్మరిబస్తీ, హరిజనబస్తీ, తెనుగు బస్తీ, కటిక బస్తీల్లో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గిస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ ధర రూ.500లకే ఇస్తామన్నారు. నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. యువకులకు ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పవన్, శ్రీనివాస్, సూర్యప్రకాష్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, బలరామ్, రాజు, పర్వాతాలు, సంతోష్‌రెడ్డి, సతీష్, దుర్గేష్, అరవింద్, శ్రీనివాస్, రాజలింగం, వాసు, పాండు, శివ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మచ్చబొల్లారంలో పాదయాత్ర చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్

ముగిసిన పారా లీగల్ వలంటీర్ల శిక్షణ

సాక్షి, సిటీబ్యూరో: పారాలీగల్ వలంటీర్లకు రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిసింది. శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో వాల్టా, వినియోగదారుల, విత్తనాల, పంటబీమా, రెవెన్యూ, భూమి, నీటి వనరుల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని రెండు రోజులపాటు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పారాలీగల్ వలంటీర్లకు సమాచార నైపుణ్యాలపై కూడా అవగాహన కల్పించారు. చివరగా ఎల్‌ఈఏఎఫ్‌ఎస్ సంస్థ చైర్మన్ సునీల్ వలంటీర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతోపాటు, సందేహాలను నివృత్తి చేశారు. సంస్థ మెంబర్ సెక్రెటరీ ఎస్.గోవర్ధన్‌రెడ్డి వలంటీర్ల ఆయా చట్టాలపై దిశానిర్దేశం చేశారు. వైస్ చాన్స్‌లర్ కృష్ణదేవరావు వందన సమర్పణ చేశారు. ఇదిలావుండగా ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమంపై పారాలీగల్ వలంటీర్లు సంతృప్తి వ్యక్తం చేశారు.

రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు అందజేయాలి

జవహర్‌నగర్: పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా 12 నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని మంత్రి మల్లారెడ్డికి ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ), ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) ప్రతినిధులు కోరారు. ఈ మేరకు గురువారం ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో చాలామంది రెక్కల కష్టంమీద జీవనం సాగిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను ఇవ్వడంతో ప్రజలకు సర్దుబాటు అయిందన్నారు. ప్రస్తుతం రేషన్ ద్వారా కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని, నూనె, కందిపప్పు, ఉప్పు, కారం, పసుపు, పల్లీలు, పంచదార, టీపొడి, గోధుమలు, చింతపండు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అందించే 5 కేజీల బియ్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సైతం 5 కేజీల సన్న బియ్యాన్ని అందించి వంట గ్యాస్‌ను సబ్సిడీకే అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వి.ప్రవీణ్, పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్ ప్రదీప్, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు డి.స్వరూప, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు లక్ష్మిబాయి, నాయకులు కృష్ణ, బంగారి శ్రీనివాస్, ఉమ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న పీఓడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు

పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం



నాగారం మున్సిపాలిటీ 8వ వార్డులో బస్తీ దవాఖానాను ప్రారంభిస్తూ..



పోచారంలో బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

- నాగారంలో బస్తీ దవాఖానాను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

కీసర: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి బస్తీలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తోందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీలోని 8వ వార్డులో బస్తీ దవాఖానాను ఆయన గురువారం ప్రారంభించారు. ప్రజలంతా బస్తీ దవాఖానాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 12వ వార్డులో మహిళాభవనం, 15వ వార్డులో కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్, కమిషనర్ వాణీరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సరితారెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కీసర ఎంపీడీఓ కార్యాలయం వద్ద గురువారం కీసర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేశారు. అనంతరం కీసర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని ఆయన అభినందించారు. ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ, వైస్‌ఎంపీపీ సత్తిరెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎర్రోల్ల సత్తిరెడ్డి విగ్రహానికి నివాళి

కీసర మండలం గోధుమకుంట గ్రామంలో మాజీ సర్పంచ్ దివంగత ఎర్రోల్ల సత్తిరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా గురువారం గోధుమకుంట గ్రామంలో ఎర్రోల్ల సత్తిరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఎర్రోల్ల సత్తిరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలను ఆయన అందజేశారు.

ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో బస్తీ దవాఖానా ప్రారంభం

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను మున్సిపల్ చైర్ పర్సన్ పావనీయాదవ్, స్థానిక కౌన్సిలర్ రమాదేవితో కలిసి గురువారం మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాస్, కమిషనర్ వేమనరెడ్డి, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, సంగీత, అనురాధ, ఆంజనేయులుగౌడ్, నస్రీన్ సుల్తానా, హేమలత, కోఆప్షన్ సభ్యులు సురేందర్‌రెడ్డి, షౌకత్, అరుణ, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్‌రెడ్డి, ఎఫ్‌ఎస్‌సీఎస్ మాజీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జంగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కీసరగుట్ట డైరెక్టర్ నరేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు వెంకటేశ్‌ముదిరాజ్, స్టీవెన్, లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యం.. అందరికీ ఆరోగ్యం

పోచారం: పోచారం, యమ్నంపేట్ ప్రాంతాల్లో నిర్మించిన బస్తీ దవాఖానాలను చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డితో కలిసి మంత్రి మల్లారెడ్డి గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒక్కో బస్తీ దవాఖానా కోసం రూ.20 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ సురేష్, డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్, కౌన్సిర్లు బద్దం మమత జగన్మోహన్‌రెడ్డి, నర్రి ధనలక్ష్మి కాశయ్య, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా..

- 19వ డివిజన్‌లో 'కంటి వెలుగు' ప్రారంభం
- ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- కార్పొరేటర్ మేక లలితయాదవ్

జవహర్‌నగర్: ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వైద్యాన్ని అందిస్తోందని కార్పొరేటర్ మేక లలితయాదవ్ అన్నారు. గురువారం 19వ డివిజన్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద ప్రజల వైద్యం కోసం ప్రతిపల్లె, బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారన్నారు. గతంలో ప్రభుత్వ దవాఖానాలకు వెళ్లాలంటే భయపడేవారని, ప్రస్తుతం అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. జవహర్‌నగర్‌లోని పేద ప్రజల కోసం మంత్రి మల్లారెడ్డి సహకారంతో బస్తీ దవాఖానాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. 19వ డివిజన్‌లో కంటి వెలుగు కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గొడుగు వేణుముదిరాజ్, శాంతికోటేష్‌గౌడ్ డాక్టర్లు, ఆశా కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకులు వినోద్, రాజుగౌడ్, పరమేష్, అరుణ, స్వప్న, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



19వ డివిజన్‌లో కంటి వెలుగు కార్యక్రమంలో మేక లలితయాదవ్

ఆల్ ఫోర్స్ విద్యార్థులకు అభినందన సభ



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ నరేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండలంలోని అవుషాపూర్ ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటారని చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఎంపీసీ విభాగంలో రాకేశ్ 467/470 మార్కులు, కృష్ణ చైతన్య 466/470, సుహాసన్‌రెడ్డి, జోగేశ్వర్ 465/470, శశిప్రీతంరెడ్డి, వెంకటేశ్ 464/470 మార్కులు, బైపీసీ విభాగంలో నిఖిల్ 436/440 మార్కులు, పూజిత 434/440, హేమ నాగసింధు, అనీనా 431/440 మార్కులు, నిహారిక 430/440 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరంలో మంచి మార్కులు రావడం అభినందనీయమన్నారు.